01 page 23_01 page 23.qxd 22-06-2026 PM 11:12 Page 1


# కర్నూలు | నంద్యాల వార్త

23 జూన్ 2026 మంగళవారం పేజీలు 4


## రైతులకు యూరియా పంపిణీ : ఎమ్మెల్యే



**నందవరం, జూన్ 22, ప్రభాతవార్తః** నందవరం మండలం ముగతి గ్రామంలో సోమవారం నిర్వహించిన యూరియా పంపిణి కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బివి జయనాగేశ్వర్‌రెడ్డి పాల్గొని రైతులకు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యకుడు ఈడిగ ఈరన్న గౌడ్ అధ్వర్యంలో యూరియా బస్తాలను సోమవారం స్థానిక సొసైటి వద్ద అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా సకాలంలో అందేలా ప్రభుత్వం పకడ బ్బందిగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతే దేశానికి వెన్నముఖ రైతు సంక్షేమం వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ద్వారా రైతులకు ఆర్థికభరోసా కల్పిస్తున్నామని వివరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించి అధికంగా అభివృద్ధి చెందాలని అకాంక్షించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని రైతుల సంక్షేమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు పీఏసీఎస్ చైర్మన్ ధర్మపురం గోపాల్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మాధవరావు దేశాయ్, కొండారెడ్డి, భార్గవ్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణ శోభకు సిద్ధమైన.. జొన్నగిరి..!

- రేపు సి.ఎం. చేతుల మీదుగా గోల్డ్ మైన్స్ ప్రారంభం
- ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

2లో





**తుగ్గలి, జూన్ 22,ప్రభాతవార్త:** దశాబ్దాలుగా భూగర్భంలో నిక్షిప్తమై ఉన్న బంగారు సంపద వెలుగులోకి వచ్చే సమయం అసన్నమైంది. రాయలసీమ ఖనిజ వైభవానికి ప్రతీకగా నిలిచిన జొన్నగిరి గోల్డ్‌మైన్స్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమవుతోంది. తుగ్గలి మండలం పగిడిరాయి సమీపంలోని జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మురం చేసింది. ఈ క్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి కార్యక్రమ స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రారంభోత్సవ సభ జరిగే ప్రాంగణం, ప్రధాన వేదిక, హెలిప్యాడ్, విఐపి మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్య సేవలు, వైద్యనిర్వాహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా ప్రతిశాఖ సమన్వయంతో పని చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సి.ఎం.పర్యటనను దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన అధికారులు, సభాప్రాంగణ నుంచి పరిసర ప్రాంతాల వరకు పటిష్ట భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వేలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల రాకపోకలు అత్యవసర సేవల అందుబాటుపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంధించారు. జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభం కేవలం ఒక గనుల ప్రాజెక్టు ఆరంభం మాత్రమే కాదు, రాయలసీమ ఆర్థిక చరిత్రలో కొత్త ఆధ్యాయనానికి శ్రీకారం కానుందని అన్నారు. ఖనిజ సంపద అధారంగా పారిశ్రామిక రంగాన్ని విస్తరించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ ప్రాజెక్టు ప్రతీకగా నిలువనుందని కలెక్టర్ పేర్కొన్నారు. స్తానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పరోక్షంగా వందలాది మంది కుటుంబాలకు జీవనోపాధి మార్గాలను సృష్టించే సామర్థ్యం ఈ ప్రాజెక్టు ఉందన్నారు. గనుల కార్యకలాపాల విస్తరణతో రవాణా, నిర్మాణ, సేవా రంగాలతో పాటు అనుభంధ పరిశ్రమలకు కూడా ఊతం లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. తద్వారా తుగ్గలి మండలంతో పాటు పరిసర ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉందని విశేషకులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో పెట్టుబడులను ఆకర్షించడంలోని ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని చెబుతున్నారు.

## పోక్సోకేసు @ రూ.13లక్షలు..!

- మైనర్ బాలిక జీవితానికి వెలకట్టిన పెద్దమనుషులు
- వత్తాసు పలికిన పోలీసు అధికారులు
- పెద్దమనుషులకు, పోలీసులకు రూ.10 లక్షలు
- మైనర్ తల్లిదండ్రులకు కేవలం రూ.3 లక్షలు



**మైనర్ బాలికను ఓ యువకుడు తీసుకెళ్లాడు.. పోలీసులు పట్టుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. మరి ఇక్కడ పోక్సో కేసు కట్టాలి కదా.. ఇంతవరకు కేసు నమోదు కాలేదు. గ్రామ పెద్దలు ఇరు కుటుంబాల మధ్య పంచాయతీ చేసి... రూ.14 లక్షలకు బేరం సెటిల్ చేశారు. రూ.14 లక్షలు బాలిక కుటుంబానికి అనుకుంటే పొరపాటు. కేవలం రూ.3 లక్షల మాత్రమే బాలిక కుటుంబానికి.. మిగిలిన డబ్బులు పెద్ద మనుషులకు.. పోలీసులకు వాటాలట. ఏమీ దుర్మార్గం.. తీసుకెళ్లిన యువకుడి కన్నా పెద్ద మనుషులు చేసిన పంచాయతీ మరి దారుణంగా ఉంది. ఇలాంటి దారుణకాండలు కర్నూలు జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి వాటిని అరికట్టాల్సిన పోలీసులు వారికి వత్తాసు పలుకుతున్నారు.**

**నందవరం, జూన్ 22, ప్రభాతవార్త :** నందవరం మండలంలోని ఓ గ్రామంలో తెలిసీతెలియని వయసులో ఇంట్లోంచి వెళ్లిపోయిన బాలికను పోలీసులు వెతికి తల్లిదండ్రులకు అప్పగించారు. పూలచింత గ్రామ యువకుడితో ఆమె వెళ్లినట్లు తేలింది. మైనర్ బాలికను మాయమాటలతో తీసుకెళ్లిన యువకుడి పై చట్ట ప్రకారము పోక్సో కేసు నమోదు చేయాలి. అలా చేసి ఉంటే కథ అక్కడితో ముగిసి ఉండేది. కానీ అక్కడి నుండి ఈ వ్యవహారం మరో దారుణ మలుపు తీసుకుంది. అదే మైనర్ బాలిక జీవితానికి వెల కట్టడం. జరిగిన వ్యవహారాన్ని బహిరంగం చేసి బాలిక జీవితాన్ని రోడ్డున పడేశారు. బాలికపై జరిగిన యువకుడు చేసిన అఘాయిత్యాలకు ధర కట్టారు. లోకం తెలియని మైనరు ఏమి జరుగుతుందో తెలుసుకునే లోపే ఆమె జీవితానికి వెలకట్టి రోడ్డుపాలు చేశారు. ఈ వ్యవహారంలో ఇద్దరు స్థానిక నాయకులు రంగంలోకి దిగారు. “పంచాయతీ“ పేరుతో రెండు కుటుంబాలను కూర్చోబెట్టారు. బాలిక భవిష్యత్తు, ఆమె మానసిక స్థితి వీళ్లకు అనవసరం. వీళ్లకు కావాల్సింది ఒక్కటే డబ్బు. పోక్సో కేసు పెడతామని యువకుడి కుటుంబాన్ని బెదిరించారు. 20 రోజుల పాటు బేరసారాలు సాగాయి. చివరకు రూ.12 నుంచి రూ.13 లక్షలకు డీల్ కుదిరింది. ఆ సొమ్ములో బాలిక తల్లిదండ్రులకు విసిరింది కేవలం3 నుండి 4 లక్షలు. మిగతాదంతా “పోలీస్ ఖర్చులు, పెద్దల మర్యాదలు“ అనే పేరుతో జేబుల్లోకి వెళ్లిపోయింది. మా బిడ్డ తప్పు చేస్తే చట్టం ఉంది. కానీ మా పరువును బజారుకీడ్చి, మా కూతురి కన్నీళ్లను అమ్ముకున్నారు. ఇక మేము తలెత్తుకొని ఎలా బతకాలి? అంటూ బాలిక తల్లి గుండెలు పగిలేలా రోధిస్తున్నట్లు..

• వివరాలు 2లో

## రాష్ట్రంలో టీడీపీ నాయకుల అహంకార ధోరణి మారాలి



**కర్నూలు అర్బన్ జూన్ 22 ప్రభాతవార్త :** కర్నూలులో మున్సిపల్ కాంట్రాక్టర్ రంగయ్యపై టీడీపీ నేత దాడి ఘటనను తెలుసుకున్న వైఎస్సార్సీపీ కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ మరియు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి వెంటనే బాధితుడిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి గురైన రంగయ్యకు న్యాయం జరగాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో టీడీపీ నాయకుల అహంకార ధోరణి రోజురోజుకు పెరుగుతోందని, అధికార పార్టీ అండదండలతో కొందరు నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని విమర్శించారు. సాధారణ ప్రజలు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు సైతం భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు, రాజకీయ కక్షసాధింపులకు తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ భాష, కిషన్ వైసీ పీ నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే పరిష్కరిస్తాం

**నంద్యాల,క్రైమ్ జూన్ 22ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని యస్‌పి కార్యాలయంలో ప్రజలు ఇచ్చిన పిర్యాదులకు చట్టం పరిదిలో విచారణ చేసి సమస్యలను తక్షణమేపరిస్కరిస్తామని జిల్లాయస్‌పి సునీల్ షేరాన్ చెప్పారు. సోమవారము జిల్లా సునీల్ షేరాన్ నేతృత్వంలో గ్రీవెన్సు కార్యక్రమము నిర్వహించారు.128మంది తమ సమస్యలను వినతుల ద్వార యస్‌పి దృష్టికి తీసుకునిరావడము జరిగింది. ఈసందర్భముగా ప్రజలు ఇచ్చిన పిర్యాదలను యస్‌పి స్వయంగా స్వీకరించారు.అయన మాట్లాడుతూ చట్ట పరిదిలో చట్ట పరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిస్కారము చూపాలని నిర్ణీత గడువు లోపల పిర్యాదులను పరిస్కరించాలని పిర్యాదులు పునరావృతము కాకుండా చూడాలని అదికారులను యస్‌పి అదేశించారు.



## ప్రజా అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా సత్వరమే పరిష్కరించాలి

**: పీజీఆర్ఎస్‌లో 349 ప్రజా దరఖాస్తుల స్వీకరన జిల్లాకలెక్టర్**

**నంద్యాల,జూన్22 ప్రభాతవార్త ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలకు పరిష్కారం అందించాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించినప్పటికీ తిరిగి రీఓపెన్ అయిన 96 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖలు నాణ్యమైన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికకు సంబంధించిన నాలుగు అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి తగిన ఎండార్స్‌మెంట్‌తో త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా 177 అర్జీల స్వీకరభూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు మరింత చేరువగా సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశాన్ని ఈ క్లినిక్‌లు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 177 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 2, అడంగల్ సవరణలకు సంబంధించినవి 15, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22ఏ భూములకు సంబంధించినవి 11, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 33, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 67, సర్వే మరియు రీసర్వేలకు సంబంధించినవి 41, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 8 దరఖాస్తులు ఉన్నట్లు వివరించారు. పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని ముఖ్య అర్జీలు

**1)డోన్ మండలం:** తెలుగు రాజమ్మ అనే మహిళ తనకు వారసత్వంగా వచ్చిన సర్వే నంబర్ 460లోని నాలుగు ఎకరాల భూమిని తామే సాగు చేసుకుంటున్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో ఇతరుల పేర్లు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. **2)బండి ఆత్మకూరు మండలం:** పెద్ద దేవలాపురం గ్రామ ఎస్సీ కాలనీలోని 80 సెంట్ల భూమిలో 30 సెంట్ల భూమిని కొందరు ఆక్రమించి సాగు చేస్తున్నారని, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసి న్యాయం చేయాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు.

**3)సిరివెళ్ల మండలం:** గోవిందపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్ 378లో తనకు 2.14 ఎకరాల భూమి ఉండగా, ఆన్‌లైన్ రికార్డుల్లో 2.06 ఎకరాలు మాత్రమే నమోదయ్యాయని, మిగిలిన భూమిని కూడా రికార్డుల్లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తూ కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం.. రూ.5.45 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్22,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నక్షేత్రంలో హుండి లెక్కింపులు సోమవారంనాడు జరిగాయి.ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.5,45,55,035/-ల నగదు రాబడిగా లబించింది.కాగా ఈ హుండిల రాబడిని భక్తులు గత 27 రోజుల్లో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండిలో 127 గ్రాముల 500 మిల్లిగ్రాముల బంగారు,3 కేజిల 680గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా విధంగా 392-యుఎస్ఏ డాలర్లు,10,105-యు.ఎ.ఇ దిర్హామ్స్,17-సాది రియాల్స్,38-సింగపూర్ డాలర్లు,05-ఇంగ్లాండు పౌండ్స్,18-మలేషియా రింగిట్స్,160-ఆస్ట్రేలియా డాలర్లు,40-యూరోస్, 10-కెనాడా డాలర్లు,11-కత్తారు రియాల్స్,03-ఓమన్ రియాల్స్,100-ఓమన్ బైసాలు మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి.అదే విధంగా అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.8,80,396/-లు రాబడిగా లబించింది.ఈ అన్నప్రసాద వితరణ హుండిని భక్తులు 93 రోజుల్లో సమర్పించడం జరిగింది.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండిల లెకి కింపులో ఈఓ ఎం.శ్రీనివాసరావు,పలు విభాగాల యూనిట్ అధికారులు,పర్యవేక్షకులు,సిబ్బంది,శివసేవకులు,తదితరులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ సార్... మమ్మల్ని ఆదుకోండి

**: అమ్మ జీతం ఆపితే.. మాచదువులు ఎలా సాధ్యం?**

**ఆదోని రూరల్, జూన్ 22, ప్రభాత వార్త:** ఆమె ఐసిడిఎస్ కార్యాలయంలో ఓ చిన్న స్వీపర్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆమె భర్త అదే కార్యాలయంలో గత కొన్ని ఏళ్లుగా డ్రైవర్ గా కూడా విధులు నిర్వహిస్తూ వస్తున్నాడు. గత కొన్ని ఏళ్ల నుండి భార్యాభర్త ఇద్దరు కూడా ఏదో వచ్చిన జీతంతో ఇద్దరు పిల్లల్ని చదివించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వై పి ఈరమ్మ మరియు భర్త నల్లన్న కథనమే ఇది.. వీరు గత కొన్ని ఏళ్లుగా ఐసిడిఎస్ కార్యాలయంలో స్వీపర్గా, డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు . కొన్ని కారణాలవల్ల భర్తను గతంలో తొలగించడం జరిగింది. అప్పటినుండి ఆమె మాత్రమే స్వీపర్ గా విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇంతలో ఏం జరిగిందో ఏమో గానీ ఆమె ఒక్కసారిగా సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మీడియా ముందుకు వచ్చారు. తన జీతం ఆపి తమ జీవితాలను నాశనం చేశారని,అదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ సీనియర్ అసిస్టెంట్ పై మీడియా ముందు ఆరోపణలు గుప్పించారు. తనపై కక్షతోనే ఆ సారు తమ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. గత కొన్ని నెలల నుండి తనకు జీతం ఆపి ఆ సారు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సబ్ కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కోరింది. తాను 1993 నుండి ఐసిడిఎస్ కార్యాలయంలో పనిచేస్తూ వస్తున్నానని వచ్చిన జీతంతోనే తన పిల్లల్ని చదివిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్నట్టుండి జీతం ఆపితే తన పిల్లల ఉన్నత చదువులు ఆగిపోవడమే కాకుండా తమ జీవితాలు నాశనమవుతాయని, వెంటనే తన జీతాలను ఇప్పించి తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని సబ్ కలెక్టర్ కి ఆమె విజ్ఞప్తి చేసింది. అలాగే ఆమె కుమారుడు, కూతురు మాట్లాడుతూ తన తల్లిని ఆ సారు ఎంతో ఆవేదనకు గురి చేస్తూ తమ జీవితాలతో ఆడుకుంటున్నాడని వెంటనే ఆ సారు పై చర్యలు తీసుకొని తమ తల్లికి ఆపిన జీతాన్ని ఇప్పించి,తమ జీవితాల్లో వెలుగు నింపాలని మీడియా ముందు కోరడం జరిగింది. గతంలో కోర్టుకు వెళ్లిన విషయాన్ని అడ్డుపెట్టుకొని తమ తల్లి జీతం ఆపడం దారుణమని వారు పేర్కొన్నారు. సిడిపిఓ ఢిల్లేశ్వరి వివరణ: ఈరమ్మ ఆరోపణలు అవాస్తవమని, ఆమెపై ఫేక్ సర్టిఫికెట్ల విచారణ జరుగుతుందని, విచారణ పూర్తయి ఆదేశాలు రాగానే ఆమెపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో భర్త ఫేక్ సర్టిఫికెట్ల కేసులో కూడా ఇన్వాల్వ్ ఉండడంతో ఆయన కేవలం రోజువారి కూలిగానే ఐసిడిఎస్ లో డ్రైవర్ గా పని చేశారని తెలిపారు. ఆమెపై విచారణ జరుగుతున్న సమయంలో ఈ విధంగా ఆరోపణలు చేయడం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోతామని తెలిపారు.



## కార్యకర్త కష్టమే.. తన కష్టం

**- బాధితులను కలిసి ధైర్యం చెప్పిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, జూన్ 22, ప్రభాతవార్త ;** కార్యకర్త కష్టమే.. తన కష్టమని, బాధితులను కలిసి ధైర్యం చెప్పిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన పలు ఘటనల్లో గాయపడిన బాధితులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పరామర్శించారు. మంత్రాలయం వైసీపీ మూకలు చేసిన దాడిలో టీడీపీ కార్యకర్త ఈరన్న గాయపడిన విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన కల్లుకుంట గ్రామానికి చెందిన శ్రీరాములు తమ్ముడు టీడీపీ కార్యకర్తను, మేకడోన ప్రాంతానికి చెందిన టీడీపీ కార్యకర్తను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. టీడీపీ కార్యకర్తలను బెదిరించి, దాడులు చేసి వెనక్కి తగ్గించవచ్చని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమ అని, ప్రతి కార్యకర్త వెనుక పార్టీ, నేను అండగా ఉంటామని భరోసానిచ్చారు. బాధితా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరి వెంట టీడీపీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, మంత్రాలయం పట్టణాధ్యక్షులు వరదరాజులు తదితరులు ఉన్నారు.



## 6 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

**రుద్రవరం, జూన్ 22, ప్రభాతవార్తః** మండల పరిధిలోని చందలూరు గ్రామ పొలిమేరలోని నక్కలదిన్న గ్రామానికి వెళ్లు బండిరస్తా పక్కన గల సెల్ టవర్ పక్కన కంపచెట్ల పొదల్లో మే 31న పేకాట జరుగుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ జయప్ప తమ పోలీస్ సిబ్బంది దాడిచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాటస్థావరాలపై తమసిబ్బందితో దాడిచేయగా పేకాటరాయుళ్లు పరార్ అయ్యారు. వారిపై క్రైమ్ నం.44/2026గా కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. పేకాటస్థావరం వద్ద రెండు ద్విచక్రవాహనాలు, రూ.20,500లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం 6 మంది పేకాటరాయుళ్లను ఎస్ఐ జయప ్ప, పోలీస్ సిబ్బంది ముద్దాయిలను అరెస్టుచేసి ఆళ్లగడ్డ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.200లు జరిమాన, మూడురోజులు జైలు వేసినట్లు తెలిపారు.



# ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో " శక్తి " యాప్ పై అవగాహన

**: ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన : శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ షేక్ నూరు అహ్మద్**



**ఆత్మకూరు, జూన్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కురుకుంద గ్రామం ప్రభుత్వ, పాఠశాలల్లో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరన్ ఐపీఎస్ ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు " శక్తీ టీం " హెడ్ కానిస్టేబుల్ షేక్. నూర్ అహమ్మద్ మహిళా పోలీస్ సుప్రియ ఆధ్వర్యంలో జడ్పీఎస్ హెచ్ హై స్కూల్ మండల విద్యాశాఖ అధికారి ఆదేశాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి సహకారంతో ఉపాధ్యానీ,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు " శక్తీ యాప్ " పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహ్మద్ మాట్లాడుతూ ఆడపిల్లలు మహిళల రక్ష ణకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " యొక్క ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేశారు అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయాలని తెలియజేశారు 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని చెప్పారు.ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్,ఏపీకే ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ పేరెంట్స్ వాట్స్ అప్ లకు ఎవరైనా పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని చెప్పారు సైబర్ నేరాలకు గంజాయి నాటు సారా వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా తల్లిదండ్రుల ఆశయాల కోసం కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహ్మద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శక్తి టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోతరాజుల నరసింహల మృతికి పలువురు సంతాపం..

**: భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వివిధ పార్టీ నాయకులు..**



**చిప్పగిరి, జూన్ 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పోతరాజుల రాముడు తండ్రి పోతరాజుల నరసింహులు (86) సోమవారం తెల్ల వారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. నరసింహులు మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి భర్త రాష్ట్ర టిడిపి పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు,మాజీ దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు నియోజకవర్గం బిజెపి బి ఎల్ ఓ 1,ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, జిల్లా జడ్పిటిసిల మాజీ సంఘం అధ్యక్షులు ఏరూరు మీనాక్షి నాయుడు,బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు,మండల టిడిపి కన్వీనర్ కొండా పురుషోత్తం,మాజీ సర్పంచులు సి.గోవిందన్న,గోవిందరాజులు, జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి కొండా తులసి,రాము,బోగేష్,జనార్ధన్ స్వామి,బర్మే లక్ష్మీనారాయణ,చిప్పగిరి లోని వారి నివాసానికి వెళ్లి నరసింహులు భౌతికయానికి వేరువేరుగా పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరసింహుల కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాడ సానుభూతి తెలియజేశారు.అనంతరం వారి సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ జన సందోహం మధ్య స్థానిక స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించారు.

## 25న బనగానపల్లె గ్రామ పంచాయతీ ఆదాయ వనరుల బహిరంగ వేలం



**బనగానపల్లె, జూన్ 22, ప్రభాతవార్త :** బనగానపల్లె గ్రామ పంచాయతీకి చెందిన వివిధ ఆదాయ వనరుల నుండి 202627 ఆర్థిక సంవత్సరానికి (01 072026 నుండి 31032027 వరకు) రుసుములు వసూలు చేసుకునే హక్కును బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు గ్రామ పంచాయతీ ఈవో తిరుమలేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈవో తెలిపిన వివరా ల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జూన్ 25, 2026 (గురువారం) ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేలాన్ని సంబంధిత అధికారి లేదా వారి అనుమతి పొందిన ప్రతినిధి నిర్వహిస్తారని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావత్తు (సెక్యూరిటీ డిపాజిట్) మరియు అదనపు డిపాజిట్ లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలానికి ఉంచిన అంశాలు – ధరావత్తు వివరాలు: దినవారపు మార్కెట్ (సంత) రుసుముల వసూళ్ల హక్కు ధరావత్తు డిపాజిట్: రూ.3,00,000 అదనపు డిపాజిట్/సాల్వెన్సీ: రూ.2,00,000 వాహనాల పార్కింగ్ స్టాండ్ రుసుముల వసూళ్ల హక్కు ధరావత్తు డిపాజిట్: రూ.2,00,000 అదనపు డిపాజిట్/సాల్వెన్సీ: రూ.1,00,000 బీసీ జేఆర్ మెయిన్ రోడ్ కాంప్లెక్స్ షాపుల అద్దె వసూళ్ల హక్కు ధరావత్తు డిపాజిట్: రూ.30,000 అదనపు డిపాజిట్/సాల్వెన్సీ: రూ.1,00,000 వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని గ్రామ పంచాయతీ ఈవో తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత తేదీ, సమయానికి హాజరై వేలంలో పాల్గొనాలని కోరారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవాలు



**ఆత్మకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కరివేన గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత గ్రామా రైతులతో సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షబావ పరిస్థితుల కారణంగా ఎల్ నినో ప్రభావం పంటలపై ఉంటుందని రైతులు బెట్ట పరిస్థితులను తట్టుకునే పంటలను. పప్పుధాన్యాల పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ విధానాన్ని యాప్ యొక్క ప్రాధాన్యతను రైతులకు వివరించారు అనంతరం ఆత్మకూరు ఉద్యానవన శాఖ అధికారిని చందన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ యొక్క పథకాలను రైతులు సద్వినియం చేసుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేంద్రుడు, వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకుడు అశోక్ కుమార్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షటిల్ క్రీడల్ని సద్వినియోగం చేసుకోండి..




**ఆత్మకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో ఈనెల 25 వ తేదీ నుంచి ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7:30 వరకు ఉచితంగా షటిల్ శిక్ష ణ (ఇండోర్ ఫ్లడ్ లైట్ లలో) ఇస్తున్నట్లు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. సోమవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా షటిల్ శిక్షకులుగా ఆత్మకూరు పట్టణానికి చెందిన జాతీయ షటిల్ క్రీడాకారుడు ఖాజా హుస్సేన్ నియమించినట్లు తెలిపారు. 100 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందని అన్నారు ఆత్మకూరు పట్టణ, గ్రామీణ పరిసర ప్రాంతంలోని 8 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో బాక్సింగ్ శిక్షకులు ఉపేంద్ర తైక్వాండో శిక్షకులు స్వామన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వపథకాలు ఉపయోగించుకోండి..



**చాగలమర్రి, జూన్ 22, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే పథకాలను ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ సోమవారం డి వనిపెంట, ముత్యాలపాడు గ్రామాలలో చాగలమర్రి వ్యవసాయ శాఖ మండల అధికారి రంగ నేతాజీ రైతు లను చైతన్యం చేస్తూ కరపత్రాలను ప్రదర్శిం చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్య క్రమాన్ని నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయ కులు, ఉద్యానవన సహాయకులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, సబ్సిడీతో బిందు, తుంపర సేద్య పరికరాలు, వ్యవసాయ యాంత్రికరణ, ఏపీ ఏఐఎంఎస్ ద్వారా ఎరువుల పంపిణీ, పశువులకు భీమా సౌకర్యం లాంటి పథకాలు రైతులకు వివరించారు. వీ ఆర్ ఓ చంద్ర నాయక్, గ్రామ ఉద్యాన సహాయకురాలు ఉమా, దేవేంద్ర, మనీషా తదితర రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే కల్పించాలి



**ఎమ్మిగనూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నిరుద్యోగులు అందరు కలిసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ భృతి కల్పించాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులకు వినిత పత్రం అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్ల గడిచిన ఇంతవరకు నిరుద్యోగులకు ఏ విధమైన భృతి కల్పించకపోవడం దారుణమని ఏఐవైఎఫ్ నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి:డీఎస్సీ నియామకాల్లో పూర్తి పారదర్శకత ఉండాలి. ఎన్నికల హామీ మేరకు వెంటనే ఖనిరుద్యోగ భృతిఖని విడుదల చేయాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి.నోటిఫికేషన్ల జాప్యంతో వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు వయోసడలింపు కల్పించాలి.యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దు. ప్రభుత్వం వెంటనే దిగివచ్చి మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

## శరవేగంగా సాగుతున్న సర్ సర్వే..



**చాగలమర్రి, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా కార్యక్రమం మండలంలో శరవేగంగా సాగుతోంది. సోమవారం సర్ సర్వేలో భాగంగా చింతలచెరువు రోడ్డు సమీపంలో ఉన్న ఓటర్ల వివరాలను జాబితాలో పరిశీలించి సవరించడం జరుగుతోంది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఓటు ఉండి స్థానికంగా నివాసం లేని వారిని, చనిపోయిన ఓటర్లను, తప్పుడుగా నమోదైన ఓటర్ ను తొలగించేందుకు ఓటర్ జాబితా ఇంటింటికి వెళ్లి పరిశీలిస్తున్నా మన్నారు. ఈ సర్వేలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దొరపల్లి రైతులకు అవగాహన కల్పించిన ఏ.డి.ఏ.ఎం సునీత



**డోన్, జూన్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొరపల్లి గ్రామంలో సోమవారం వ్యవసాయ డివిజనల్ అధికారి ఎం సునీత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ఏ పంటలు వేసుకుంటే పంటలు దిగుబడి వస్తుంది వాటిపైన అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పిఎండిఎస్ పెల్లా టై జేషన్ విధానం గురించి రైతులకు వివరించారు అలాగే ఏలినివో పరిస్థితుల ప్రభావం మరియు వాటిని ఎదుర్కొనే సాగు విధానాలపై రైతులకు సూచనలు చేశారు మామిడి రైతులు చెట్ల మధ్య పిఎండిఎస్ సాగు చేయాలని సూచించారు రైతులకు కావలసిన వ్యవసాయ ఎరువులు ఏపీ ఏ ఐ ఎమ్మె ఎస్ యాప్ లో నమోదు చేసుకొని పొందగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ నాగరాజు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి పద్మావతి దేవి కళ్యాణి జీవిత యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాలపై దాడిచేసిన అగ్ర కులాల వారినీ అరెస్ట్ చేయాలి

**డోన్, జూన్ 22, ప్రభాతవార్త :** బీసీ కులాలైన చాకలి వెంకటేష్ పై దాడి చేసిన అగ్రవర్ణాలైనా మధుసూదన్ రెడ్డి మాధవరెడ్డి మైసూరా రెడ్డిలను అరెస్టు చేసి శిక్షించాలని జిల్లా వైఎస్ఆర్సిపి రజక సంఘం అధ్యక్షులు బలరాముడు కోరారు సోమవారం డోన్ డిఎస్పికి ఫిర్యాదు చేశారు వివరాలకు వెళితే మండల పరిధిలోని కన్నప్పకుంట గ్రామం చెందిన చాకలి వెంకటేశ్వర్లు భరత్ లను అదే గ్రామం చెందిన మధుసూదన్ రెడ్డి మాధవరెడ్డి మైసూర్ రెడ్డిలో ముగ్గురు కలిసి వెంకటేశ్వర్లు ఇంటి దగ్గరకు వచ్చి రాళ్లతో దాడి చేసి గాయపరిచారని అటువంటి వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు స్పందించిన డిఎస్పి బాధితులను విచారించి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేస్తామని రూరల్ సిఐ రాకేష్ ఆదేశించారు అనంతరం డిఎస్పీ ఆఫీస్ ముందర వైసిపి నాయకులు పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ డోన్ మండలం కన్నప్పకుంట గ్రామంలో వైఎస్ఆర్సిపి బి ఎల్ ఎ లపై దాడి చేయడం మూర్ఖత్వమని వాపోయారు అదేవిధంగా కులం పేరుతో దూషించడం చాలా దుర్మార్గ మన్నారు అదేవిధంగా అధికారంలో మేమున్నాం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది మేము ఏం చేసినా చెల్లుతుంది అంటూ గ్రామంలో భయభ్రాంతులకు గురి చేయడం దారుణం అన్నారు దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా రజక కులాలు ఏకమై సత్త ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు కటార్ కొండ సాయికుమార్ విద్యార్థి విభాగ అధ్యక్షుడు సురేష్ యాదవ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ ఆర్ ఇ రాజ వర్ధన్ మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ దొరపల్లి చిరంజీవి చంద్ర పూజారి వంశీ గద్దం సురేష్ మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహులు స్మారక ఫూట్ బాల్..



**కర్నూలు స్పోర్ట్స్, జూన్ 22, ప్రభాతవార్త :** స్థానిక బీకాం గ్రౌండ్స్ నందు ఆర్ఎస్ఐ మెమోరియల్ ఇంటర్ స్కూల్ ఘనంగా ప్రారంభమైనది, కర్నూలు జిల్లాలోని దాదాపుగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ప్రారంభ కార్యక్రమంలో తీ.నరసింహులు తల్లిదండ్రులు ఈశ్వరయ్య లక్ష్మీదేవి పాల్గొని తన బిడ్డ యొక్క 22 సంవత్సరాల స్మారకార్థం ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు, ఇలా టోర్నమెంట్ రూపంలో మేము స్మరించు కుంటున్నమన్నారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. రీడ్జ్ పాఠశాల సీఈఓ గోపినాథ్ మాట్లాడుతూ క్రీడలు అభ్యసించడం వల్ల శారీరకంగా , మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు, అదే విధంగా ఆర్ఎస్ఐ నర్సింలు స్మారక పోటీలు దాదాపుగా 22 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్లు నిర్వహించడం చాలా గొప్పదన్నారు, కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి సిఐ తేజ మూర్తి తాలూకా స్టేషన్ మూడో పట్టణ ది। శేషయ్య పాల్గొన్నారు తేజ మూర్తి మాట్లాడుతూ నర్సింహులు మా యొక్క బ్యాచ్ మెంట్ మరియు చాలా గొప్ప మనిషి విలువలతో కూడుకున్న పోలీస్ అని ఆయన తెలియజేశారు మరియు ఆయనతో కలిసిన జ్ఞాపకాలు ఆయన చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి ఆయనతో చిరు జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగినది అదేవిధంగా త్రీటౌన్ సీఐ శేష య్య మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలను అభ్యసించి రాష్ట్రానికి దేశానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు అదేవిధంగా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రెసిడెంట్ హృదయ రాజుగారు ప్రసంగిస్తూ జీవితంలో క్రీడాకారుల గురించి మరియు క్రీడాకారుల యొక్క క్రమశిక్షణ గురించి క్రమ శిక్షణతో ఉంటే భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో కర్నూల్ డిస్టిక్ ఫుట్బాల్ సెక్రెటరీ వై శ్రీనివాసులు గారు మాట్లాడుతూ నరసింహ క్రమశిక్షణను గూర్చి ఎంతో గొప్పగా వర్ణించారు. ఎక్స్ ఒలంపిక్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ గారు రిటైర్డ్ హెచ్ఎం వేణుగోపాల్ గారు బికాం ఫుట్బాల్ సెక్రటరీ పాల్ త్రీష్ క్యాంప్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం శాంతి మేడం కోచ్ బ్రహ్మకుమార్ జగదీష్ కానిస్టేబుల్ విజయ్ సీనియర్ ఇజ్రాయిల్ బబ్బులు పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబు పర్యటనలో పశ్చిమ ప్రాంత హామీలు నెరవేర్చాలి



**ఎమ్మిగనూరు టౌన్, జూన్ 22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ కసిం వలి కోరారు. సోమవారం స్థానిక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంత అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయించి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేదవతి, గుండ్రేవుల వంటి కీలక ప్రాజెక్టులపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. యువత ఉపాధి కోసం కొత్త పరిశ్రమలు నెలకొల్పడంతో పాటు రైతులకు యూరియాను సచివాలయాల ద్వారా సకాలంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. కరువు ప్రభావిత పశ్చిమ ప్రాంతంలో అదనపు విద్యాసంస్థలు ఏర్పాటు చేసి విద్యార్థుల వలసలను అరికట్టాలని అన్నారు.అలాగే ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో సీట్లు పెంచడంతో పాటు కస్తూర్బా, గురుకుల, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయించి ప్రాంతీయ అసమానతలను తొలగించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.పశ్చిమ ప్రాంతంలో కరువు కారణంగా ప్రజలు పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా యువత, చిన్న వ్యాపారులకు రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విరేష్ యాదవ్, షబ్బీర్ దేశాయ్, కసిం, ముస్తఫా, నరసప్ప, రఫిక్, అబ్దుల్ రహమాన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న లైబ్రరీ పోస్టులను విడుదల చేయాలని..



**పత్తికొండ, జూన్ 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత్ యువజన సమైక్య జిల్లా నాయకులు సిద్దు డీఎస్సీతో పాటు గ్రూప్స్, పోలీస్ శాఖ ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా నిర్వహించాలని, గత కొన్నేళ్లుగా నియామకాలు జరగకపోవడం వల్ల వయోపరిమితి దాటిన అభ్యర్థులకు ప్రత్యేకంగా వయోపరిమితి పెంపు కల్పించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభలు నిర్వహించడం కంటే నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, డీఎస్సీ అవకతవకలపై న్యాయ విచారణ జరిపి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ మండల నాయకులు పెద్దయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కోశాధికారి .రవి కార్యకర్తలు వి. రవి తదితరులు పాల్గొన్నారు.

## పోక్సోకేసు.. రూ.13లక్షలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆ గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. అంతటితో ఆగలేదు. "ఈ విషయం బయటకు చెప్తే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది" అని యువకుడి కుటుంబాన్ని కూడా ఆ నాయకులు ఇద్దరూ బెదిరించారట.గ్రామస్తుల ఆగ్రహం: "పంచాయతీ అంటే న్యాయం చెప్పాలి. కానీ ఇక్కడ అన్యాయానికి రేటు కట్టారు. బాలలను కాపాడాల్సిన పోక్సో చట్టాన్ని బ్లాక్ మెయిల్ ఆయుధంగా వాడుకుంటున్నారు. పోలీసుల కనుసన్నల్లోనే ఇదంతా జరిగిందంటే వ్యవస్థ ఎంత కుళ్లిపోయిందో అర్థం అవుతుంది" అని గ్రామ పెద్దలు మండిపడుతున్నారు. పరువు పేరుతో సాగే ఈ పంచాయతీ రాజకీయాలు ఆడపిల్లల ఉసురు పోసుకుంటున్నాయి. బాధితుల కన్నీళ్లతో వ్యాపారం చేసే ఈ నాయకులు సమాజానికి పట్టిన చీడ పురుగులు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి, ఈ అక్రమ వసూళ్ల ముఠాపై కఠిన చర్యలు తీసుకోకపోతే రేపు మరో పసి జీవితం వేలానికి ఎక్కుతుంది. ఈ వ్యవహారంపై నందవరం సబ్ ఇన్స్పెక్టర్ తిమ్మారెడ్డిని వార్తా ప్రతినిధి వివరణ కోరగా బాలిక విషయంలో పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేసి 164 చేయించి స్థానిక తహసిల్దార్ ముందు హాజరు పరిచి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందన్నారు. లక్షల వ్యవహారం నాకు ఎలాంటి సమాచారం తెలియదని మాట దాటవేశారు..

## స్వర్ణ శోభకు సిద్ధమైన.. జొన్నగిరి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇప్పటికే కార్యక్రమ ఏర్పాట్లు తుదిదశకు చేరుకోగా జొన్నగిరి పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు రాయలసీమ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలు రాయిగా నిలువనుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బంగారు సంపదకు నిలయమైన జొన్నగిరి ఇకపై పారిశ్రామిక ప్రగతికి కూడా చిరునామాగా మారబోతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ప్రాజెక్టు జనరల్ మేనేజర్ బాలాజి తో పాటు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నలుకదొడ్డి గ్రామంలో మొహరం వేడుకలకు అనుమతి కల్పించాలి



**పత్తికొండ, జూన్ 22, ప్రభాతవార్త :** మొహరం పండుగ సందర్భంగా పత్తికొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.జయన్నను మండల పరిధిలోని నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ సోమవారం సిఐ కార్యాలయంలో మర్యాదపూర్వకం గా కలిసి మొహరం పండుగ అనుమతి కోసం వినతి పత్రం అందించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మొహరం పండుగను గ్రామములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అదేవిధంగా గ్రామంలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నలకదొడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను మొగ్గ చూపే విధానంగా అవగాహన..



**పత్తికొండ, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రతి రైతు పంట మార్పిడి పద్ధతి పాటించాలని అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటలను పండించాలని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతులను ప్రోత్సహించాలని ఈ కార్యక్రమంలో ఉద్దేశం ఇంటింటి ప్రతి రైతులకు చెప్పడం జరిగింది వేరుశెనగతో పాటు కంది అందము సజ్జలు వంటి అంతర పంటల విధానాలు తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా ఒకవేళ జులై ఆఖరి వరకు వర్షాలు పడకపోతే తక్కువ రోజులతో పంట పండే ప్రయత్నాలు పంట విత్తనాలు వేసుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల దగ్గర పోస్టర్లతో రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రియాజ్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై అఖిలభారత రైతుకూలీ సంఘం ధర్నా




**ఎమ్మిగనూరు టౌన్, జూన్ 22, ప్రభాతవార్త :** అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఎమ్మిగనూరు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. రాజు, అధ్యక్షుడు బి. ఏసేపు, మండల నాయకుడు జయన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చి ప్రభుత్వ భూములుగా నమోదు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీని కారణంగా భూములు ఆర్ఓఆర్, అడంగల్ రికార్డుల్లో సక్రమంగా కనిపించక పోవడంతో రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు కావడం లేదని, పీఎం కిసాన్, రైతు సుఖీభవ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రీసర్వే అనంతరం భూ సమస్యలు కుప్పలుతెప్పలుగా పేరుకుపోయాయని, ఈ విషయం పై రైతులు పలుమార్లు స్పందన కార్యక్రమంలో అర్జీలు సమర్పించినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి సర్వే సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కారణంగా సమస్యలు మరింత జటిలమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని రీసర్వే కారణంగా ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించాలని, రైతులకు అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు కె. ప్రసాద్, అనీఫ్, రైతుకూలీ సంఘం నాయకులు కాజా, సామేలు, రాముడు, హుసేని, లాలప్ప, నరసింహులు, నల్లన్న, సల్మాన్ భాష పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫ్యామిలీ సర్వే వివరాల పరిశీలనకు ప్రజలకు విజ్ఞప్తి

**కర్నూలు అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త :** కల్లూరు (గ్రామీణ) మండల పరిధిలోని 15 సచివాలయాల్లో యునైటెడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్)కు సంబంధించిన డేటాను ప్రదర్శించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. నాగ శేషాచల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వివరాలను సంబంధిత సచివాలయాల్లో పరిశీలించి, ఏవైనా తప్పులు ఉన్నట్లయితే నిర్దేశిత ఫార్మాట్లో దరఖాస్తుతో పాటు ఆధారాలు జతచేసి సవరణల కోసం ఫిర్యాదులు సమర్పించాలని కోరారు. కులానికి సంబంధించిన రెవిన్యూ ఫిర్యాదులను జూన్ 27, 2026లోగా, మిగతా నాన్ రెవిన్యూ ఫిర్యాదులను జూన్ 26, 2026లోగా సంబంధిత సచివాలయాల్లో అందజేయాలని సూచించారు.

## భానుముక్కల రైతులకు సిద్దాపురం కాల్వను పూర్తిచేసి సాగునీరు అందించేందుకు కృషి

**- జనసేన**



**పాములపాడు, జూన్ 22, ప్రభాతవార్తః** పాములపాడు మండలం భానుముక్కల గ్రామ రైతులకు సిద్దాపురం నుంచి వచ్చే పంట కాల్వ పూర్తికాక మధ్యలో ఆగిపోవడంతో పూర్తిగా సాగునీరు అందడం లేదని ఈవిషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సిద్దాపురం కాల్వ పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించేందుకు కృషిచేస్తామని నందికొట్కూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ నల్లమల రవికుమార్, నాయకులు గంగాధర్ యాదవ్, కిరణ్ రాజ్, మాసుం బాషలు తెలిపారు. భానుముక్కల జనసేన నాయకులు ఉస్మాన్ బాష, దస్తగిరి వారి ఆధ్వర్యంలో రైతుల అభ్యర్థన మేరకు భానుముక్కల లోని సిద్దాపురం కాల్వ సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి సాగునీటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ సిద్దాపురం పంట కాల్వ భానుముక్కల సగభానికే వచ్చి కాల్వ నిలిపివేశారని తద్వారా మిగతా రైతులకు సాగునీరు అందక దాదాపు 1200 ఎకరాల్లో పంటలు పండక నష్టపోతున్నారని తెలిపారు. నల్లమల రవికుమార్ మాట్లాడుతూ ఈవిషయంపై స్థానిక ఎమ్మెలే , ఎంపీ దృష్టికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సిద్దాపురం కాల్వ సమస్యను పరిష్కరించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో భానుముక్కల రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే.. రైతన్న మీకోసం..!



**కొత్తపల్లి, జూన్ 22, ప్రభాతవార్తః** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రైతన్న మీకోసం ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం అన్నారు. ఆమె సోమవారం మండల కే ంద్రం కొత్తపల్లిలో టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్రావు యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ తరుపున ఖరీఫ్కు సిద్ధమవుతున్న రైతుల కోసం రైతన్న మీ కోసం కార్యక్రమం చేపట్టిందని రైతులు ఎల్నివో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉందని తక్కువ కాల వ్యవధి పంటలు సాగుచేయాలన్నారు. రైతులు ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులు సాగుచేసే పంటలు నమోదుచేసుకోవాలన్నారు. పంచసూత్రాలతో రైతులకు వ్యవసాయం గిట్టుబాటు ఉంటుందన్నారు. భూమి ఆరోగ్యంగా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ కో క్లస్టర్ ఇంచార్జ్ అమర్నాధ్ యాదవ్, రైతుసేవా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నాం.

# సహజ సిద్ధమైన వ్యవసాయంతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు..

: పల్లెపాడులో రైతన్న మీ-కోసం..



**పల్లెపాడు(కోసిగి), జూన్ 22, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యసాయం పద్ధతులతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, ముఖ్యంగ సహజ సిద్ధమైన పద్ధతులతో సాగు చేస్తే ఆరోగ్యంను సంరక్షించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు..సోమవారం కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో మండల టీడీపీ నాయకుడు రామిరెడ్డితో కలసి ఆయన రైతన్న మీ-కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్దతులను పెంపొందించి సాగు చేయాలన్నారు.. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని దీని కోసం రైతులందరూ నడుం బిగించాలన్నారు.. ముఖ్యంగా డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయడం ద్వారా రైతులు మంచి ఆదాయాన్ని పొందుతారన్నారు..వ్యవసాయంలో సాంకేతికతను ఉపయోగించుకున్నప్పుడే వ్యవ సాయం లాభసాటిగా మారుతుందని తెలిపారు.. అనంతరం ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహనప కల్పించారు..అంతేకాక గ్రామంలోని రైతుల గృహాలను సందర్శించి వారికి పలు సూచనలు చేసారు.. పల్లెపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు బసవరాజు, గ్రామ పశుసంవర్ధక సహాయకులు రాఘవేంద్ర, పాల్గొన్నారు..

## 24న ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష



**మంత్రాలయం, జూన్ 22, ప్రభాతవార్త;** 2026-27 విద్యా సంవత్సరానికి గానూ మంత్రాలయం మండలం రచ్చుమర్రిలోని ఆదర్శ పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతిలో మిగిలిపోయిన సీట్లకుగానూ ఈనెల 24వ తేదీన ఉదయం 9 గంటలకు పాఠశాలలో ఎంపిక పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏపీఎంఎస్ డాట్ ఏపీ సీఎఫ్ఎస్ఎస్ డాట్ కామ్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలన్నారు.

## లక్షివెంటేశ్వర స్వామి కళ్యాణ మండపానికి రూ 2లక్షలు



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలంలోని రోజా కుంట లో ఉన్న లక్షివెంకటేశ్వర కళ్యాణ మండపము అబివృద్ధికి ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేష్ సోమవారము రూ.20000 చెక్కులను విరాళంగా అందించారు. సోమవారము కళ్యాఫ మండపడము గోళ్ల రాజేష్ సందర్శించి అక్కడ వసతుల లేమిని గమనించి వెంటనే రూ 2లక్షలు విరాళంగా అందించారు. అలయం కొరతగా ఉన్న వాటిని సమకూర్చుకోవాలని చెప్పారు.మిగతా వాటికి మరికొంత సహాయంచేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతిరైతు ఏపీఏఐఎంఎస్ 2.0ను ఉపయోగించాలి



**అవుకు రూరల్, జూన్ 22, ప్రభాతవార్తః** ప్రతిరైతు ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ఉపయోగించుకోవాలని కోవెలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ పేర్కొన్నారు.సోమవారం అవుకు మండలం శింగనపల్లెలో మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా ఆధ్వర్యంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అవుకు మండలంలో 8,947 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ కింద రూ.447.35 లక్షలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమచేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా మాట్లాడుతూ ఏపీఏఐఎంఎస్ ద్వారా పంటలు మరియు విస్తీర్ణం బట్టి యూరియా, డిపీ ఎంత వస్తుందో రైతులు వారి మొబైల్‌లో చుసుకొని దుకాణం ఎంచుకొని ఓటీపీ ద్వారా ఎరువులు కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో త్వరలో యూరియా, డీఏపీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గ్రామ ఉద్యానవన సహాయకుడు తిరుపతయ్య, గ్రామనాయకుడు సాంబశివారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## జీడీపీ క్రాస్‌రోడ్డు దగ్గర స్పీడ్ బ్రేకులు వేయాలంటు..

**గోనెగండ్ల, జూన్ 22, ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్‌రోడ్డు దగ్గర రోడ్డు రవాణ శాఖ అధికారులు స్పీడ్ బ్రెకులను వేయాలని ఆర్‌వైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌నాయుడు కోరారు.సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో అరగంట పాటు కళాశాల దగ్గర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆర్‌వైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌నాయుడు మాట్లాడుతూ గాజులదిన్నె క్రాస్‌రోడ్డు దగ్గర నుంచి మోడల్‌స్కూల్‌కు, జూనియర్ కళాశాలకు విద్యార్థులు వెలుతుంటారని ఆయన అన్నారు. క్రాస్‌రోడ్డును విద్యార్థులు దాటే సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.కర్నూలు నుంచి కర్ణాటకకు వెళ్లే భారీ వాహనాలు అతివేగంగా వస్తుంటాయని అన్నారు. ప్రధాన రహదారి కావాటంతో రోడ్డు రద్దీగా ఉంటుందని ఎప్పుడు ఏ వైపు నుంచి వాహనం వేగంగా వస్తుందో తెలియదని ఆయన అన్నారు.అరవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు ఈదారి వెంటనే వెళ్లాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు.కావున అధికారులు స్పందించి రోడ్డుకు స్పీడ్ బ్రేకులు వేయాలని కోరారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం



**గడివేముల, జూన్ 22, ప్రభాతవార్త;** రైతాంగానికి సాగుపై అవగాహన కల్పించేందుకు ఈనెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమం జరుగుతుందని ఏఓ పవన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయశాఖ, ఉద్యాన వనశాఖ, పశుసంవర్ధక శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రతి గ్రామంలోని రైతుల ఇళ్లను నేరుగా సందర్శించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఖరీఫ్ సీజన్‌లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై అన్నదాతలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను పొందాలని, వాటి ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డి.సత్యనారాయణరెడ్డి, పాణ్యం మార్కెట్‌యార్డు డైరెక్టర్ బి.షణ్ముఖరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్, వీఆర్వో వెంకటకృష్ణుడు, వీఏఏ విజయరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల కన్వీనర్



**దేవనకొండ, జూన్ 22, ప్రభాతవార్త;** ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు సోమవారం దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని నేలతలమరి గ్రామంలో 251, 252 బూత్‌లలో ఇంటింటికి వెళ్లి డోర్ టూ డోర్‌ను సందర్శించి ఓటర్ వెరిఫికేషన్ చేశారు. అర్హుల ఓట్లు తొలగిపోకుండా చర్యలు తీసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు తెలియజేశారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటుహక్కును కలిగి ఉండాలన్నారు. యూనిట్ ఇన్‌చార్జి చంద్రశేఖర్‌గౌడ్, ఐటీడీపీ మండల అధ్యక్షులు తగరం దినకర్, రామచంద్ర, బీఎల్ఏ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య అందాలి

- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ, జూన్ 22, ప్రభాతవార్త;** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను వారు సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, వసతి, పుస్తకాలు, యూనిఫాంలను, బ్యాగ్‌లను అందిస్తోందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సూచించారు.

## పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించండి



**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆదేశాలతో, జిల్లా విద్యాధికారి సుధాకర్ సూచనలతో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితిని ఇవ్వాలని ఎంఈవో బాలయ్య ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంకు సూచించారు. సోమవారం స్థానిక ఎంఆర్‌సీలో కోసిగి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రైవేట్ పాఠశాలలు తప్పక పాటించాలన్నారు.. ముఖ్యంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వర్షకాలం కావడంతో విషపురుగులు సంచరించకుండా చూసుకోవాలన్నారు. స్కూల్ బస్సులు కండిషన్‌తో ఉండేలా చూసు కోవాలని, డ్రైవింగ్ నైపుణ్యం కలిగిన డ్రైవర్లనే బస్సులకు నియమించాలని సూచించారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేసినా పిల్లలకు జరగరాని ప్రమాదాలు జరిగితే పాఠశాల యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే అధిక ఫీజులు వసూలు చేయకుండా పరిమితంగా ఫీజులు అందుబాటులో ఉండేలా తీసుకోవాలన్నారు. మండలంలోని ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రానికి వీల్ విరాళం



**నందికొట్కూరు, జూన్ 22, ప్రభాతవార్త :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య (ప్రభుత్వ ఆసుపత్రి)కేంద్రానికి కొత్తపల్లి మండలం విద్యాశాఖ అధికారి కరణం నాగరాజు సామాజిక భాధ్యతతో రెండు వీల్ చైర్లను విరాళముగా అందజేశారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చేవారిలో నడవలేని వారు, వృద్దులు వంటి వారికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో తన తండ్రి స్వర్గీయ కరణం ఎల్ల సుబ్బారావు జ్ఞాపకార్థం ఆసుపత్రికి అవసరమయ్యే ఈ వస్తువులను అందజేసినట్లు దాత తెలిపారు. మానవత్వ చాటుకున్న ఎంఈఓను వైద్య సిబ్బంది అభినందించారు.

## 89వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



**నందికొట్కూరు, జూన్ 22, ప్రభాతవార్త :** తమ న్యాయంగా 98 జీవో ప్రకారంగా ఇవ్వాల్సిన ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతు శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు భాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 89వ రోజుకు చేరుకుంది. సోమవారం స్తానిక ఎన్జీవో భవనం వద్ద చేపట్టిన దీక్షలో నాయకులు జయన్న మాట్లాడుతు 89 రోజులుగా దీక్షలు చేస్తున్న పాలకులు కాని అధికారులు కాని పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు పాదయాత్రలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న లోకేష్ నేడు శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోయిన మాగురించి మాట్లాడడక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, నారాయణ, నాగభూషణం, నాగేంద్ర, నాగరాజు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలి



**నందికొట్కూరు, జూన్ 22, ప్రభాతవార్త :** పట్టణంలో పలుకాలనీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి కమీషనర్ జి.వెంకటరామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు నీలిషికారిపేట, శేషశయనారెడ్డి, గాంధీనగర్, వాల్మీకినగర్, వడ్డెపేట తదితర కాలనీలలో పాదయాత్ర చేశామని ఆనేక సమస్యలు అక్కడ తిష్టవేశాయని, డ్రైనేజీలు, సిసి రోడ్లు, మంచినీరు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఊరు గొప్ప పేరు దిబ్బ అనే సామెతలా కాలనీలు ఉన్నాయని, నందికొట్కూరు మేజర్ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాల్టిగా మారి 13 ఏళ్ళు కావస్తున్న కనీస మౌళిక వసతులు కూడా కల్పించలేని పరిస్థితుల్లో పాలకులు ఉన్నారని, ఇప్పటికైన ఎం.పి. ఎమ్మెల్యే స్పందించి సమస్యలు పరిష్కారించాలని అవసరమైతే పై కాలనీలను దత్తత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాటెపోగు స్వామన్న, లింగాల శ్రీనువాసులు, నరసింహులు, చంద్రశేఖర్, ప్రసాద్, సుగున, లక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీపెండెకంటి ఆంజినేయస్వామి దేవాలయంలో విశేష పూజలు



**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త :** కోసిగి పట్టణంలోని గ్రామ పొలిమేరలో మౌంట్ కార్మెల్ పాఠశాల సమీపంలో వెలసిన శ్రీ పెండేకంటి ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.. గత 41 రోజుల క్రితం ప్రతిష్ఠించిన ఈ ఆంజినేయ స్వామికి సోమవారం ప్రత్యేకంగా అలంకరించి హోమం కాల్చి దూపనైవేద్యాలతో పండగ చేసుకున్నారు.. ఆలయ ధర్మకర్త ఎంపిపి లవకుశ ఈరన్న ఆధ్వర్యంలో, అర్చకులు అనంతసేనాస్వామి పవనపుత్రుడికి విశేష పూజలు చేసారు.. తెల్లవారుజాము నుంచే స్వామి వారికి జలాభిషేకం, పంచామృతాభి షేకం, ఆకుపూజ, ఫల, పుష్పాలంకరణలు గావించి భక్తి శ్రద్దలతో పూజలను నిర్వహించారు..నూతన ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన చేసి 41 రోజులు పురస్కరించుకుని ఈ పూజలను నిర్వహించినట్లు ధర్మకర్త ఈరన్న తెలిపారు.కాగా ఈ పూజా కార్యక్రమానికి వైఎస్సార్ జిల్లా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేకంగా దర్శించుకుని పూజలను నిర్వహించారు.. అనంతరం వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నాడుగేని నాగరాజు, శ్రీనివాసులు దొర, గానిగ వీరస్వామి, కాంట్రాక్టర్ నాగరాజు, బుల్లి నరసింహులు, కొరివి నాగరాజు, బాపురం ఆంజినేయులు, ప్రతాప్, కట్టెల నరసింహులు, బసవరాజుదొర, దొడ్డినరసన్న, పి.వెంకటేశ్, భాస్కర్, పాల్గొన్నారు..

## లారీకి త్రుటిలో తప్పిన ప్రమాదం..



**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త :** కోసిగి పట్టణంలోని హిందూస్థాన్ పెట్రోలియం బంక్ సమీపంలో ఉన్న కాలనీలో సోమవారం ఉదయం సిమెంట్ లారీకి పెను ప్రమాదం తప్పింది.. ఈ ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి కోసం అవసరమైన సిమెంట్‌ను లారీలో తీసుకొచ్చారు.. ఈ లారీలో డ్రైవర్‌తో సహా 8 మంది హమాలీలు కూడా ఉన్నారు.. కాగా సిమెంట్‌ను దింపేందుకు లారీని వెనుకకు తిప్పుతుండగా ముందు భాగంలో విద్యుత్ స్థంబం ఢీ కొంది.. దీంతో విద్యుత్ స్థంబం విరిగి కిందికి పడిపోయింది.స్థంబంపై వేలాడుతున్న విద్యుత్ హై పవర్ తీగలు లారీపై పడడంతో లారీకి విద్యుత్ సరఫరా అయింది.. లారీ మొత్తం విద్యుత్‌తో నిండిపోయింది. గమనించిన హమాలీలు, డ్రైవర్ వెంటనే కిందికి ఎగిరారు.. దీంతో వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. కిందికి దూకి ప్రాణాలను రక్షించు కున్నారు.. అప్రమత్తమైన స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని గమనించారు. వెంటనే లారీపై పడిన విద్యుత్ తీగలను తొలగించారు.ఇక ప్రాణాపాయ స్థితి నుండి తేరుకున్న డ్రైవర్,హామాలిలు ఊపిరి పీల్చుకున్నారు..

## మిరప పంట తొలగింపు



**రుద్రవరం, జూన్ 22, ప్రభాతవార్తః** మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన మిరప పంట వాతావరణం అనుకూలించకపోవడంతో బింగి తెగులు ఎక్కువకావడంతో రైతన్నలు తమ మిరప పంటను ట్రాక్టర్‌తో దున్నుతున్న సంఘటన మండలంలోని నాగులవరం, ఆలమూరు గ్రామాల్లో సోమవారం చోటుచేసుకుంది. ఈసంవత స్రరం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు జరిగి సరైన సమయంలో వర్షం పడక ఎండబెడదతో రైతులు సాగుచేసిన మిరప పంటలో బింగి తెగులుతో పంట ఎదుగుదల లేకపోవడంతో రైతులు ఎకరాకు ఇప్పటికే రూ.40 వేలు పెట్టుబడి పెట్టారని ఇంకా పంట చేతికి అందాలంటే రూ.50 వేలు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని కానీ పెట్టుబడి పెట్టినా పంట చేతికి అందుతుందో లేదో తెలియని అయోమయంలో పడ్డామని మిరప పంటను ట్రాక్టర్‌తో దున్నుతున్నామన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి

- వ్యవసాయ అధికారి సుమతి



**రుద్రవరం, జూన్ 22, ప్రభాతవార్తః** మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్న కోసం కార్య క్రమానికి ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా సోమవారం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు విడుదలయ్యాయని ఇవి పెట్టుబడికి రైతులకు సాయంగా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అలాగే రైతులు తక్కువ పెట్టుబడితో అధికలాభాలు వచ్చే ఉద్యానపంటలు పండించి లాభాలు అర్జించాలని ఆయన కోరారు. గత కొద్దిరోజుల క్రితం మండల కేంద్రంలో తెదేపా సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి చికిత్స పొంది డీచార్జ్ అయిన విషయం తెలుసుకున్న భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరు అధైర్యపడవద్దని మీకు మీ కుటుంబానికి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు భూమా కుటుంబం అండగా ఉంటుదని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఎల్వి రంగనాయకులు శెట్టి, అల్లడి చంద్రశేఖర్‌యాదవ్, ఎరువ కృష్ణమూర్తి, యువ నాయకుడు జి బండల శ్రీను, మజ్జిగ చంద్రయాదవ్, ఐటీడీపీ సోషల్ మీడియా మండల ఇంచార్జీ మొలక గుర్రప్ప, వ్యవసాయ విస్తణాధికారి రాజు, రైతుసేవా కేంద్రాల సిబ్బంది వాసవి, భవానీ, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

## బండారి మమత చదువుకు అండగా నిలిచిన హొళగుంద ఎస్ఐ



**హొళగుంద, జూన్ 22, ప్రభాతవార్త;** హొళగుంద మండలానికి చెందిన బండారి మమత చదువులో రాణిస్తోంది. పేదరికం కావడంతో ఆమె చదువుకు హొళగుంద ఎస్ఐ గురజాల దిలీప్‌కుమార్ ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రూ.22 వేలు నగదును మానవత్వంతో స్పందించి ఎస్ఐ విద్యార్థినికి అందించారు. అలాగే మిగిలిన ఫీజు, కర్నూలులోని శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంతో చర్చించి మమత చదువు కొనసాగేందుకు తోడ్పడ్డారు. మడకశిర ఎమ్మెల్యే ఆర్డీటీ సంస్థ ద్వారా స్కాలర్‌షిప్ అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐకు, మడకశిర ఎమ్మెల్యే, ఆర్డీటీ సంస్థకు విద్యార్థిని మమత, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధితా కుటుంబానికి అండగా నిలిచిన ఈబీజీ గోవింద్‌గౌడ్



**హొళగుంద, జూన్ 22, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని బీసీ కాలనీ బుడగజంగాల ఈధికి చెందిన ఓ మధ్యతరగతికి చెందిన యువకుడు గుండె, ఊపిరితిత్తులు సంబంధిత తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న హొళగుంద మండల సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్‌గౌడ్ సోమవారం బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మానవత్వంతో బాధితా కుటుంబాన్ని పరామర్శించారి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్‌గౌడ్ మాట్లాడుతూ యువకుడు అనారోగ్యానికి గురి కావడం బాధాకరమన్నారు. బాధితా కుటుంబానికి తనకు తోచిన సాయం అందించి అండగా నిలబడతానని చెప్పారు. ప్రతిఒక్కరూ బాధితా కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్రిస్వామి, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, టీడీపీ సీనియర్ నాయకులు బుడగజంగాల రామంజిని, హుసేన్‌పీర్, గోవిందు, కోనేరు ఎల్లప్ప, కొండ భీమన్న, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్ 22, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబా,మల్లికార్జునస్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గొన్నారు.



## రైతన్న మీ కోసంపై అవగాహన



**కోడుమూరు,జూన్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22వ తేది నుంచి 27వ తేది వరకు జరిగే రైతన్న మీ కోసం కార్యక్రమాలల్లో భాగంగా సోమవారం స్థానిక రైతు మీ సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ అధ్యక్షతన రైతన్న మీ కోసం కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో కర్నూలు రైతు శిక్షణ కేంద్రంకు చెందిన అన్నపూర్ణమ్మ మాట్లాడారు. రైతు శిక్షణ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాలల్లో రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తామన్నారు. అంతే గాక ప్రతి ఏటా రైతులకు ప్రభుత్వం అందించే సహాయ కార్యక్రమాలతో పాటు యూరియా,ఎరువుల వాడకాలను తెలియజేస్తామన్నారు. సాగు చేసిన పంటలకు అధిక దిగుబడులు సాధించేందుకు కూడా అధికారుల పర్యవేక్షణలతో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సాగు చేసిన పంటలతో పాటు పంటలు చేతికి వచ్చే వరకు రైతులకు ఉపయోగపడే వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. ఈ రైతు అవగాహన కార్యక్రమాలల్లో వ్యవసాయం,పశువైద్య అధికారుల పర్యవేక్షణలతో కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయలకు చిహ్నంగా మోహర్రం వేడుకలు

- పీర్ల చావిడిల్లో కోట్ల హర్ష ప్రత్యేక సదివింపులు..



**కోడుమూరు,జూన్ 22,ప్రభాతవార్త :** సాంప్రదాయాలకు చిహ్నంగా మోహర్రం వేడుకలు నిలుస్తున్నాయని రాష్ట్ర వైసీపీ నాయకులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఇలాంటి వేడుకలు హిందూ ముస్లీంలల్లో సోదరాభిమానాలు పెంపొందిందుకు ఎంతో దోహదపడతాయన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఇక్కడ జరుగుతున్న మోహర్రం వేడుకలల్లో పాల్గొన్నారు. ఇందుల్లో భాగంగా స్థానిక బేపారం వీధిల్లో వెలసిన శ్రీ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ పీర్ల చావిడిల్లో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి భక్తి శ్రద్ధలతో పీర్ల దేవుళ్లకు సదివింపులు చేశారు. కోడుమూరులో ప్రారంభమైన మోహరం వేడుకలకు అంతటా ఆయా చావిడిలల్లో పీర్ల దేవుళ్లు ఆసీనులయ్యారు. వారం రోజుల పాటు సాగించే ఈ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లతో చావిడీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకల సందర్బంగా ముస్లీం సోదరుల ఆహ్వానం మేరకు వైసీపీ నాయకులు ఇక్కడకు వచ్చారు. ఈ వేడుకలకు వచ్చిన కోట్ల హర్షవర్థన్‌రెడ్డికి పీర్ల చావిడి పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత సంత మార్కెట్ నుంచి పీర్ల చావిడి వరకు ముస్లీం సోదరులు,వైసీపీ శ్రేణులు భారీగా ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా బాణ సంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. పీర్ల చావిడికి చేరుకొన్న కోట్ల హర్ష ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా పీర్ల చావిడి పెద్దలు కోట్ల హర్షకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ఎ.సతీష్, రఘునాథ్‌రెడ్డి, గుజరాతి ప్రవీణ్ కుమార్, మండల వైసీపీ కన్వీనర్ రమేష్ నాయుడు, క్రిష్ణారెడ్డి, తేనేశ్వరరెడ్డి, లక్ష్మీప్రసాద్, నాగార్జున, హనుమంతు, మాదులు, రాఘవేంద్ర, లింగమయ్య, బి.వెంకటేశ్వర్లు, జగదీష్, రవిశంకర్, మక్బుల్, షాషా, దగుడు వీరన్న, నబీ, విష్ణుదాసు, ఫక్రుద్దీన్, షేక్షావలి, హరూన్, ఈర్షాద్, గద్వాల రఫీక్, ఫాత్తూర్ భాష, ఆజామ్, పీర్ల చావిడి పెద్దలు సంసేర్ మసూద్,ఇనూస్ పాల్గొన్నారు.

## అడపిల్లలను కాపాడుకుందాం..



**పాములపాడు, జూన్22, ప్రభాతవార్తః** లింగనిరా ్ధరణ చట్టరీత్యా నేరమని ఆడపిల్లలను కాపాడుకున్నట్లయితే భావి తరాలకు అమ్మగా ఉంటుందని వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరీ అన్నారు. ఐసీడీఎస్ అంగన్వాడీ టీచర్లు శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ,నాగమ్మ, చెన్నమ్మ వారి ఆధ్వర్యంలో అడపిల్లలను కాపాడుకుందామనే కార్యక్రమం నిర్వహించారు. ఉద్దేశించి ఏపీఎం ఉమామహేశ్వరీ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని అలాంటి స్త్రీ లింగనిర్ధారణతో చంపివేస్తే భవిష్యత్తులో మానవాళి మనుగడ ఉండదన్నారు. అడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తుందన్నారు. చిన్నవయసుల పెళ్లిల్లు చేయడంద్వారా అనేసమస్యలు వస్తాయని బాల్యవివాహాలు చేయరాదన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి



**ఆళ్లగడ్డ, జూన్ 22, ప్రభాతవార్తః** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రమణ్యం, డా.రామగోపాల్‌రెడ్డి, వృక్షయజ్ఞం నిర్వాహకు రాలు లావణ్య తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ అవరణలో వృక్షయజ్ఞం సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కల పంపిణీతో పాటు మొక్కలను నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య నివారణకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలు నాటాలని పిలుపునివ్వాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలకపాత్ర వహిస్తాయని మొక్కలు నాటడం వల్ల భావితరాలకు చక్కని నీడతో పాటు ఫలసాయాన్ని ఇస్తాయన్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వర్షాలు కూడ ఎక్కువగా కురుస్తాయని ఎన్నోరకాల ప్రయోజనాలున్నా మొక్కలు నాటేందుకు ప్రతిఒక్కరు సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాలకు చెందిన మనగుడి మనబాధ్యత నిర్వాహకులు నరాల అరుణ, లక్ష్మీదేవి, తేజోమయ, నాగేశ్వరమ్మ, సుజాత, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత కాలనీలకున్న నీటి సమస్య తొలగించాలి



**కొత్తపల్లి, జూన్ 22, ప్రభాతవార్తః** మండల పరిధిలోని దుద్యాల గ్రామం దళిత కాలనీలో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని మాలమహానాడు తాలూక నాయకులు పాతకోట రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుదర్శనం డిమాండ్ చేశారు. వారు సోమవారం దుద్యాల గ్రామ సచివాలయంలో పంచాయితీకార్యదర్శి అనుషాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కాలనీలో వారం రోజు నుంచి మంచినీటి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కాలనీవాసులు టీడీపీ నాయకుల వద్దకు వెళ్లితే గ్రామాన్ని రెండుగా పంచుకొని ఒకరిమీద ఒకరు చెప్పుకుంటున్నారే తప్ప సమస్య పరిష్కరిస్తామని అటు అధికారులు ఇటు నాయకులు గానీ చెప్పడం లేదని విమర్శించారు. మాకాలనీలను ఏవరు పంచుకున్నారో శాసనసభ్యుడు జయసూర్య చెప్పాలని ప్రశ్నించారు. అధికారులు నాయకులకు చెప్పమని చెబుతూ చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇతర కాలనీలకు వెళ్లే బోరు మోటార్లకు 24 గంటలు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు కానీ దళితుల కాలనీకు వెళ్లి బోరు మోటరకు అరకొరగా ఉండే మోటర్ లైన్ ఇచ్చి ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే కాలనీలో ఉన్న చేతిపంపు రిపేరు అయి నెలరోజులు అవుతున్నా మరమ్మత్తులు చేయించలేదన్నారు. అధికారులు, నాయకులు దళితులపై వివక్షచూపకుండా ఇతర కాలనీలకు వెళ్లె బోర్లకు ఇచ్చిన 24 గంటల కరెంట్ కనెక్షన్ దళిత కాలనీలకు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు ఎం భాస్కర్, దారా లోకేష్, చంద్రశేఖర్, జయరాజులు పాల్గొన్నారు.

04 page 23_04 page 23.qxd 22-06-2026 PM 10:35 Page 1



# ఎస్ఐఆర్ ప్రక్రియను పటిష్టంగా పూర్తి చేయాలి

**: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి**
**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..**

**నంద్యాల, జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి :** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నాణ్యతా ప్రమాణాలతో పటిష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎస్ఐఆర్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, అర్హత లేని పేర్లు తొలగించేలా బూత్ స్థాయిలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి



నిర్లక్ష్యం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) ఎలాంటి ఇతర విధులు కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బీఎల్ఓలకు అత్యవసర పరిస్థితుల్లో సెలవుల మంజూరుకు సంబంధించి స్పష్టమైన విధానాన్ని పాటించాలని సూచించారు. ఒక రోజు సెలవు అవసరమైతే ఎంపీడీవో, రెండు రోజుల సెలవులకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్ఓ), మూడు రోజులకుపైగా సెలవులు అవసరమైతే ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) అనుమతి తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బీఎల్ఓలుగా పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీ అయినా, పదవీ విరమణ చేసినా లేదా ఇతర కారణాల వల్ల విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడినా, వారిని వెంటనే రిలీవ్ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేయాలియూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఈ నెల 18వ తేదీన ప్రచురించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జూన్ 19వ తేదీ నుంచి ప్రజల అభ్యంతరాలు, సూచనలు, సవరణల కోసం ఓపెన్ ఫోరమ్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా కుల వివరాలకు సంబంధించిన సవరణలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను జూన్ 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ వివరాలు, సామాజిక వర్గ సమాచారం, ఇతర అంశాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు ముందుకు రావాలని కోరారు. సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడంతో పాటు, అందిన ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

# హమాలీలతో 30 ఏళ్లుగా ఆత్మీయ అనుబంధం

**: తల్లిదండ్రుల జ్ఞాపకార్థం హమాలీలకు దుస్తుల పంపిణీ చేసిన బీసీ రాజారెడ్డి**
**: హమాలీల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటా : బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లె, జూన్ 22 ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హమాలీలతో తనకు మూడు దశాబ్దాలుగా ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. తన తల్లిదండ్రులు కీ.శే. బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం సోమవారం కిరాణా మర్చంట్ అసోసియేషన్‌కు చెందిన హమాలీలకు సొంత నిధులతో ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, హమాలీ సోదరులు తమ రెక్కల కష్టంతో కుటుంబాలను పోషిస్తూ నిజాయితీగా జీవనం సాగిస్తున్నారని కొనియాడారు. వారి కష్టాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని అన్నారు. హమాలీలతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధం కారణంగా గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 60 మంది హమాలీలకు సుమారు రూ.90 వేల విలువ చేసే ప్రముఖ అరవింద్ కంపెనీకి చెందిన ప్యాంట్, షర్ట్ జతలను అందజేసినట్లు చెప్పారు. బనగానపల్లె పట్టణంలోని వ్యాపారులకు, వినియోగదారులకు మధ్య హమాలీలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తూ ఎండనక, వాననక కష్టపడటం అభినందనీయమని పేర్కొన్నారు. హమాలీల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మద్దిలేటి, మహబూబ్ బాషా, బషీర్ అహ్మద్, కరిముల్లా, హమాలీ సోదరులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఓటర్ల సందేహాల నివృత్తికి కాంగ్రెస్ ఎస్ఐఆర్ సేవా కేంద్రం



**కర్నూలు అర్బన్ జూన్ 22 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ సంబంధిత ఓటరు సందేహాలు, సమస్యల పరిష్కారం కోసం సేవా కేంద్రాన్ని ప్రారంభించినట్లు డీసీసీ అధ్యక్షుడు, న్యాయవాది బోయ క్రాంతి నాయుడు తెలిపారు. కాంగ్రెస్ కార్యాలయంలో సేవా కేంద్రం పోస్టర్‌ను ఆవిష్కరించి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలు, దరఖాస్తు ఫారాలు, అవసరమైన పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, పి. అనంతరత్నం మాదిగ, బి. బతుకన్న, ఎన్సి బజారన్న, మీసాల సుమలత కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కులాల పై దాడి చేసిన అగ్ర కులాల వారినీ అరెస్ట్ చేయాలి




**డోన్ జూన్ 22 ప్రభాతవార్త :** బీసీ కులాలైన చాకలి వెంకటేష్ పై దాడి చేసిన అగ్రవర్ణాలైనా మధుసూదన్ రెడ్డి మాధవరెడ్డి మైసూరా రెడ్డిలను అరెస్టు చేసి శిక్షించాలని జిల్లా వైఎస్ఆర్సిపి రజక సంఘం అధ్యక్షులు బలరాముడు కోరారు సోమవారం డోన్ డిఎస్పికి ఫిర్యాదు చేశారు వివరాలకు వెళితే మండల పరిధిలోని కన్నప్పకుంట గ్రామం చెందిన చాకలి వెంకటేశ్వర్లు భరత్ లను అదే గ్రామం చెందిన మధుసూదన్ రెడ్డి మాధవరెడ్డి మైసూర్ రెడ్డిలో ముగ్గురు కలిసి వెంకటేశ్వర్లు ఇంటి దగ్గరకు వచ్చి రాళ్లతో దాడి చేసి గాయపరిచారని అటువంటి వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు స్పందించిన డిఎస్పి బాధితులను విచారించి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేస్తామని రూరల్ సిఐ రాకేష్ ఆదేశించారు అనంతరం డిఎస్పి ఆఫీస్ ముందర వైసిపి నాయకులు పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ డోన్ మండలం కన్నప్పకుంట గ్రామంలో వైఎస్ఆర్సిపి బి ఎల్ ఎ లపై దాడి చేయడం మూర్ఖత్వమని వాపోయారు అదేవిధంగా కులం పేరుతో దూషించడం చాలా దుర్మార్గ మన్నారు అదేవిధంగా అధికారంలో మేమున్నాం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది మేము ఏం చేసినా చెల్లుతుంది అంటూ గ్రామంలో భయభ్రాంతులకు గురి చేయడం దారుణం అన్నారు దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా రజక కులాలు ఏకమై సత్త ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు కటార్ కొండ సాయికుమార్ విద్యార్థి విభాగ అధ్యక్షుడు సురేష్ యాదవ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ ఆర్ ఇ రాజ వర్ధన్ మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ దొరపల్లి చిరంజీవి చంద్ర పూజారి వంశీ గడ్డం సురేష్ మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# 16 మంది పేకాటరాయులు అరెస్ట్..

**: రూ 3800 స్వాధీనం**

**ఆదోని రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** ఆదోని మండల పరిధిలోని డనాపురం మరియు సంతేకుల్లూరు గ్రామాలలో పేకాట ఆడుతున్న 16 మందిని ఇస్వి ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు చేసి అరెస్ట్ చేశారు. వారి నుండి రూ 3800 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా సారా మరియు పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి వివరాలను తమకు తెలియజేయాలని అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# అసెంబ్లీలో చర్చించండి.

**: పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి ఏఐటీయూసీ విజ్ఞప్తి**



**కర్నూలు జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి :** దీర్ఘకాలికంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడంలో ఆలస్యం అవుతున్న కారణంగా అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వారికి న్యాయం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత్ర రెడ్డికి ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు పాణ్యం శాసన సభ్యురాలు స్వగృహం నందు గౌరు చరిత్ర రెడ్డికి మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల స్పందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు వినతి పత్రం అందించారు. రాష్ట్రం పరిశుభ్రంగా ఉందంటే అది కేవలం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల శ్రమ అని, పనికి తగ్గ వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమాన పనికి సమాన వేతనం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి మున్సిపల్ కార్మికుల ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునేప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు డిమాండ్ చేశారు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం, 62 సంవత్సరాల కు పదవి విరమణ వయస్సు పెంచాలని, ఇల్లు లేని మున్సిపల్ కార్మికులు ఇళ్ల స్థలాలు ప్రభుత్వమే కట్టించి ఉచితంగా అందించాలని, 12వ పిఆర్సి అమలు చేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే పని చేసిన తర్వాత పరిశుభ్రత కోసం సబ్బుల నూనెలు గత మూడు సంవత్సరాల నుంచి ఇవ్వడం లేదని వాటితో పాటు ప్రభుత్వమే పారిశుద్ధ కార్మికులకు డ్రస్సులు కుట్టించే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష చంద్రశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, భాస్కర్, నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.

# మోహరంను కులమాతాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలి

**– పోలీసుల అనుమతి తప్పనిసరి**



**గోనెగండ్ల, జూన్, 22, ప్రభాతవార్త :** మోహరం పండుగను మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ చంద్రబాబు కోరారు. సోమవారం గోనెగండ్ల పోలీస్‌స్టేషన్ ప్రాంగం నందు మండలంలోని పలు గ్రామాలకు చెందిన హిందు, ముస్లీం పెద్దలు, పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంకు 20 గ్రామాల నుంచి గ్రామ పెద్దలు హిందు ముస్లీంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరిగే చిన్న సరిగెత్తు, పెద్ద సరిగెత్తు మోహరం పండుగలను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని కోరారు. అలాయి గుంతల దగ్గర చిందులు వేసే సమయంలో గోడవలకు దిగరాదని కోరారు. అలా గొడవలకు పాల్పడితే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈనెల 26న మోహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని గోనెగండ్ల సీఐ చంద్రబాబు కోరారు. మండలంలోని 28 గ్రామాలలో మోహరం పండుగ జరగనుందన్నారు. గ్రామాలలో మోహరం పండుగను జరుపుకునేందుకు పీర్లను చావిడిలలో ఏర్పాటు చేసుకునేందుకు గాను నిర్వహికులు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని కోరారు. పోలీసుల అనుమతి తీసుకోక పోతే అనుమతించమని ఆయన తెలిపారు. ఈనెల 23న చిన్న సరిగెత్తు, 24 పగటి సరిగెత్తు, 25న పెద్ద సరిగెత్తు, 26 మోహరం పండుగ జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హనుమంతు, టీడీపీ నాయకులు తిరుపతయ్యానాయుడు, బేతాల బడేసా, తిమ్మారెడ్డి, రాజేష్, మహల్ రహంతుల్లా, దరగల ఖాజా, పలు గ్రామాల పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టవర్‌ల ఏర్పాటుపై.. రైతులతో సమీక్ష సమావేశం

**: పరిహారం చెల్లింపులో రైతులకు న్యాయం చేయాలి**
**: ఆర్డీఓ వై. నరేంద్రనాథ్ రెడ్డి**
**: అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని హామీ**

**బనగానపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :** పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ టవర్‌ల నిర్మాణం సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారం అంశంపై సోమవారం కొలిమిగుండ్ల లో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బనగానపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వై. నరేంద్రనాథ్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో పవర్ గ్రిడ్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రభావిత రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. విద్యుత్ టవర్‌ల నిర్మాణం కోసం నందిపాడు, పెద్ద వెంతర్ల, బి. తాడిపత్రి, బి. ఉప్పలూరు, హనుమంతగుండం, ఎర్రగుడి, తిమ్మనాయనపేట గ్రామాల పరిధిలోని రైతుల భూములు, పంటలు, చెట్లకు జరిగిన నష్టంపై చర్చించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు తగిన పరిహారం చెల్లించే అంశాన్ని విస్తృతంగా సమీక్షించారు. ఈ




సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. పరిహారం చెల్లింపులో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, నష్టానికి అనుగుణంగా న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. రైతుల సమస్యలను ఓపికగా విన్న ఆర్డీఓ వై. నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల అభ్యర్థనలు మరియు అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం చెల్లింపులు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ, పవర్ గ్రిడ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పవర్ గ్రిడ్ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. రైతుల సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పవర్ గ్రిడ్ ప్రతినిధులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, సంబంధిత గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భర్త వేధింపులతో మనస్తాపం.. చెరువులోకి దూకి ఆత్మహత్యాయత్నం

**: సమయస్ఫూర్తితో మహిళను కాపాడిన త్రీ టౌన్ పోలీసులు**

**ఆదోని, జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదోని పట్టణంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి ఆమె ప్రాణాలను కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం, సునిత అనే వివాహితకు ఒక కుమార్తె ఉంది. ప్రస్తుతం ఆమె నిండు గర్భిణిగా ఉన్నట్లు తెలిసింది. భర్త మద్యం సేవించి తరచూ వేధించడం, కొట్టడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురైన సునిత ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని రంజల చెరువులోకి దూకేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఆమె 100 నంబర్‌కు ఫోన్ చేసి తన పరిస్థితిని తెలియజేయడంతో త్రీ టౌన్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. కానిస్టేబుల్ పరశురాం మరియు ఇతర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సునితను సురక్షితంగా బయటకు తీసి



ప్రాణాపాయం నుంచి కాపాడారు. అనంతరం ఆమెకు ధైర్యం చెప్పి, అవసరమైన వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మహిళ ప్రాణాలను రక్షించిన కానిస్టేబుల్ పరశురాం, పోలీసు సిబ్బంది సేవలను స్థానికులు అభినందించారు. పోలీసులు కుటుంబ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, ఆత్మహత్య వంటి చర్యలకు పాల్పడవద్దని ప్రజలకు సూచించారు.

# ఆత్మకూరు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**: ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి కి వినతిపత్రం**
**: ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై పోరాటం**

**ఆత్మకూరు జూన్ 22 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు సమస్యల పరిష్కారం కోసం సిపిఐ, పార్టీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) రాష్ట్ర సమితి పిలుపుతో సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా ఏఐటియుసి పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే నియోజకవర్గ ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.

**మున్సిపల్ కార్మికుల ప్రధాన డిమాండ్లు:**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా కూటమి నేతలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సిపిఐ పార్టీ నేతలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ నాయకులు అన్నదాసు బిసన్న, దూద్ పిరా, కార్మికులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆదోని ఓవర్‌బ్రిడ్జిపై.. రెండు బైకులు ఢీ..

**: ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**ఆదోని, జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదోని పట్టణంలోని ఓవర్‌బ్రిడ్జి పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు యువకులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. స్థానికుల వివరాల ప్రకారం, వాల్మీకి నగర్‌కు చెందిన బి. తరుణ్ (22), తండ్రి రామాంజనేయులు, అలాగే అదే ప్రాంతానికి చెందిన ప్రసాద్ (23), తండ్రి బోయ చంద్ర ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు చిన్నారి హరివాణం గ్రామానికి చెందిన హనుమేష్ (23), తండ్రి సుంకన్నకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు



సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# వెల్దుర్తిలో ఎరువుల దుకాణల ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి జూన్ 22 ప్రభాతవార్త :** రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీమతి కే. చౌడేశ్వరి ( ఐపీఎస్ ) ఎస్పీ ఆదేశాల మేరకు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ కర్నూలు సీఐ కె. పవన్ కిషోర్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఏవో యస్. విశ్వనాథ్, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషా తో కలిసి సోమవారం వెల్దుర్తి పట్టణములోని శ్రీ లక్ష్మీ దత్త వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ రేణుకా ఎల్లమ్మ ఫర్టిలైజర్, రేణుకా మాతా ఆగ్రో ఏజెన్సీస్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణములలోని రిజిస్టర్లను, స్టాకు బోర్డులను, లైసెన్స్ లను, అనుమతి పత్రాలను, గోడౌన్ లలో ఉన్న ఎరువులు మరియు పురుగు మందుల నిల్వలను తనిఖీ చేశారు. స్పిక్ 20200013 టిఎస్పీ ఎరువులను ఎంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయించినందుకుగాను 274 బస్తాల ఎరువులు విలువ రూ.4,09,45000 అమ్మకాలను నిలుపుదల చేస్తూ నిత్య అవసరాల చట్టం 1955 6 (ఏ ) కేస్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎరువుల డీలర్లు రోజువారిగా స్థాకు రిజిస్టర్లు, స్టాకు బోర్డులను నమోదు చేయాలన్నారు. అనుమతి ఉన్న ఎరువులను మాత్రమే విక్రయించాలని వారు దుకాణదారులను ఆదేశించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ఎరువులను ఆధార్ అనుసంధానంతో ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా, ఈ పాస్ మిషన్లతో మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు.

